"స్టార్ రంగూన్ డైమండ్లు"
ఇతర డైమండ్లకంటె మేలైనవి.
ఏ. సుబ్బరాయులు చెట్టి,
షరాఫ్ మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరువనాపల్లి.
షరాపులందరివద్ద దొరకును.

Reg. No. 1118. విడిపత్రిక అణా న్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL. 30. ANDHRA PATRIKA, MADRAS SATURDAY 18-3-1944 No. 293

బాపాలాల్ అండ్ కో.,
వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి
సామానులకు నమ్మకమైన స్థలము.
రామకోటి బిల్డింగ్సు, - రత్నా బజార్, పి. టి. మద్రాసు.

ఫిన్లండు వైఖరి : స్వీడను అమెరికాల ఆందోళన

యుద్ధంనుండి తొలగవలసినదని రూజ్‌వెల్టు అధ్యక్షుని విజ్ఞప్తి

రష్యా ప్రభుత్వపు కొత్త సంధి సూచనలు

స్టాకుహోం, మార్చి 16 : రష్యా ప్రభుత్వమువారు మరల పంపిన సంధి సూచనలు ఫిన్లండుకు అనుకూలముగ నున్నదనియు, ఈ షరతులను కూడ ఫిన్లండు ప్రభుత్వమువారు నిరాకరించుట స్వీడనులోని రాజకీయవర్గములకు ఆశ్చర్యము కలుగజేయుచున్నదనియు వార్తలు వచ్చినవి.

రష్యాప్రభుత్వము మొదట సూచించిన సంధిషరతులలో ఆర్టికసముద్రపు రేవు నగరము పెట్సామో తమకు చేరవలయునని కోరియుండిరి. ఈ నగరము సత్తుగనుల పరిశ్రమకు పేరు వహించినది. ఫిన్లండు ప్రభుత్వము వారి కోరికపై రష్యా ప్రభుత్వము వారు ఆ కోరిక నుపసంహరించుకొని పెట్సామోకు బదులు హాంగోరేవు నగరము తీసికొనుటకు అంగీకరించిరి. మొదట సూచించిన షరతులలో ఫిన్లాండులో నున్న జర్మను సేనలను నిర్బంధించవలయునని రష్యా కోరియుండెను. రెండవపర్యాయం గావించిన సూచనలలో జర్మనుసేనల ఖేటాయింపుకు రష్యనులు అంగీకరించిరి. ఫిన్లాండులో నున్న సోవియటు ప్రజలను తిరిగి రష్యాకు పంపవలెననియు, మొదట తెలిపిన కోరికను కూడ రష్యాప్రభుత్వమువారు రద్దుపరించుకొనిరి. ఈ విధంగ రష్యాప్రభుత్వం రెండవ పర్యాయం తెలిపిన సంధిసూచనలు ఫిన్లాండుకు ఎంతో అనుకూలముగ నుండెననియు, వీటిని ఫిన్లాండు ప్రభుత్వమువారు నిరాకరించుట విపరీతముగ నున్నదనియు స్వీడను రాజకీయవర్గమున అభిప్రాయమై యున్నది. సంధి రాయబారములు సాగించుటకై ఫిన్లాండు ప్రతినిధులు మాస్కోకు వెళ్లిన ఇంకను సరసమగు షరతులను పొందగలరనియు ఊహింపబడుచున్నది.

మానరుహీంకు స్వీడను రాజు సందేశము

ఫిన్లాండు భవిష్యత్తుగూర్చి ఆందోళన తెలుపుచు రష్యాప్రభుత్వమువారు రెండవ పర్యాయము సూచించిన సంధిషరతులను ఆధారముగ గైకొని రాయబారములు సాగింపవలయునని కోరుచు స్వీడనురాజు గస్టవు గారు ఫిన్లాండు ప్రధానసేనాని మానరుహీం గారికి ఒక సందేశమంపిరి. ఫిన్లాండుసమస్య విషయమై చర్చించుటకు నేటిదినము ఉదయం స్వీడను పార్లమెంటు, విదేశాంగ స్థాయి సంఘం రహస్యసమావేశం జరిపెను. ఫిన్లాండు రష్యాలకు సంధికుదురుటకై అన్నివిధముల ప్రయత్నించవలెనని ఈ స్థాయిసంఘమువారు, స్వీడనుమంత్రి సుందరుగారికి సూచించినట్లు తెలియుచున్నది. ఫిన్లాండు ప్రభుత్వం మూర్ఖపు పట్టుదల వహించి సంధిషరతులను నిరాకరించినచో స్వీడనునుండి ఏ విధమగు సహాయము పొందజాలదని స్వీడను ప్రభుత్వము స్పష్టము చేయవలయునని కొంతమంది ప్రముఖులు పత్రికలు సూచించుచున్నవి.

రూజువెల్టు ప్రకటన

ఫిన్లాండుప్రభుత్వ వైఖరినిగూర్చి రూజువెల్టుగారి క్రిందిప్రకటన గావించిరి:—

ఫిన్లాండుదేశము నాజీపక్షంచేరి నాగరికతకు శత్రువులైన వారితోకలసి యుద్ధము సాగించుట నాకు, అమెరికా ప్రజలకు మొదటినుండి విపరీతముగ తోచుచుండెను. జర్మనులతో సంబంధం వదలుకొనుటకు ఇప్పుడు ఫిన్లాండు ప్రజలకు మంచి అవకాశం కలిగినది. ఫిన్లాండు ప్రభుత్వము నాజీలతో కలసియున్నంత కాలం ఫిన్లాండు ప్రజలు పెక్కు కష్టములకు గురియగుచుండగలరు. ఈ అవకాశము నుపయోగించుకొని ఫిన్లాండుప్రజలు జర్మనితో అన్ని సంబంధములు త్రెంచుకొనెదరని అమెరికావారు ఆశించుచున్నారు.

రష్యా సంధిషరతులను ఫిన్లాండు నిరాకరించినచో ఫిన్లాండుతో రాజకీయ సంబంధములను పూర్తిగ త్రెంచుకొనుటకు అమెరికా ప్రభుత్వం పూనుకొనునని ఊహింపబడుచున్నది.

16 వ తేదితో గడువు ముగింపు

రష్యాప్రభుత్వము రెండవ పర్యాయం సంధిసూచనలు గావించినప్పుడు వాటిని అంగీకరించుటకు ఒక గడువు సూచించెననియు, ఈ గడువు 16 వ తేదితో అంతమొందుననియు తెలియుచున్నది.

40 కోట్ల భారతీయులు అస్వతంత్రులైన ఆసియాఖండం స్వతంత్రం కాజాలదు

ప్రసిద్ధ చైనా పండితుడు డాక్టర్ లిన్‌యుటాంగ్ అభిభాషణ

"భారతదేశంలో ఒక్కటే ఒక మతం, అది స్వాతంత్ర్యమతం; ఒక్కటే ఒకపక్షం అది స్వాతంత్ర్యపక్షం" ఉండాలని సలహా

కలకత్తా, మార్చి 16:

"భారతదేశ స్వాతంత్ర్య బాహ్యత ప్రధానముగా భారతదేశానిదే"

సుప్రసిద్ధ చైనా విద్వాంసుడును, వేదాంతియు అయిన డా. లిన్‌యుటాంగు గత సాయంత్రము కలకత్తా విశ్వవిద్యాలయ విద్యార్థుల సభలో చేసిన ప్రసంగములోని పలుకులివి. దీనినే ఆయన ఈ క్రింతితిగా విశదీకరించెను:

"భారతదేశము స్వాతంత్ర్య సంపాదనను అంత అవసరమైనదిగా, అక్కరతో, గట్టిగా పరిగణించనందువల్లనే అది దానిని ఇంతవరకును సంపాదింపలేకపోయినది. భారతదేశము ఒట్టుగా చేరి స్వాతంత్ర్యము కావలెనని కోరి, అది మిక్కిలి అవసరమైనదిగా గట్టిగా పరిగణించి, తక్కిన అన్నిటికంటె ముఖ్యమైన స్థానములో దానిని ఉంచగలిగినయెడల ఆ మరుక్షణములోనే భారతదేశము కన్నుమూసి కన్ను తెరవగలిగినంత సునాయాసముగా ఆ స్వాతంత్ర్యమును సంపాదించితీరును.

భారతదేశము యొక్క జాతీయైక్యతపట్ల ఆ పచారము చేయువారు భారతదేశ స్వాతంత్ర్యము పట్లనే అపచారము చేసినవారనుదురు. 'విభజింపబడి

పాలింపబడుట' అనునది విదేశాధికారము క్రింద శాశ్వతముగా, స్థిరముగా ఉండిపోవుటకొక పరమహంసక్రియ మీలో మీకుగల అంతర్విభేదాలు మీరు స్వయముగా తెచ్చుకొన్నవే అనిశ్చినే ననను. కాని తమ దేశస్వాతంత్ర్యమును ఈ అంతర్విభేదాలకును, చిలిపికలతలకును అతీతముగా ఉంచుట కిష్టములేని భారతీయనాయకులింకను కొందరున్నారు. అనగా నేమి? వారికి దేశస్వాతంత్ర్య మక్కరలేదన్నమాట విభజింపబడి పాలింపబడవలె ననియే వారు కోరుచున్నారన్నమాట. భారతీయులు భారతదేశమును భాగ భాగములుగా కాక ఒక అఖండదేశముగా ప్రేమించవలెను. జాతీయముగా, సాంస్కృతికముగా, ఆర్థికముగా, చారిత్రకముగా, భూగోళవిషయకముగా కూడ అది ఒక అఖండస్వరూపమని నమ్మి, దానిని ప్రేమించవలెను. భారతదేశమును ప్రేమించు

4 వ పేజీ చూడుడు

ఎమెరీ నిష్క్రమణం

(ఒక ప్రత్యేక వ్యాసం)

లండన్, మార్చి 16:

ఆరోగ్యం బాగా లేకపోవడం, అభ్యుదయ రాజకీయవర్గాలు అదే పనిగా చెడ విమర్శించడంవల్ల ఇండియాకార్యదర్శి ఎమెరీగారు రాజకీయాలనుండి విరమించుతారని తెలుస్తూవుంది. వీరి స్థానంలో ప్రస్తుతం ఆల్డర్స్‌లో బ్రిటిష్ మంత్రిగా వున్న హెరాల్డు మాక్మిలన్ గారు నియమింపబడుదురని అనుకుంటున్నారు.

నాయకుల విడుదల : కామన్సులో ప్రశ్నలు

సమాధానం ఇవ్వక తప్పించుకోడానికి ఇండియా కార్యదర్శి ఎమెరీ ప్రయత్నం

పత్రికా విలేకరి, మార్చి 16:

నిర్బంధంలో ఉన్న రాజకీయ నాయకులను విడుదల చేయవలసినసమయం ఆసన్నమైనదనీ, భారతదేశంలో పరిశ్రమలు ఎక్కువగా అభివృద్ధి కావాలనీ, యుద్ధం ముగియగానే బ్రిటిషు వ్యాపారసంస్థ పని ముగుస్తుందనే భయం కావాలనీ భారత వాణిజ్య

సంఘముల సమావేశములో అధ్యక్షులు తమ ప్రసంగంలో వక్కాణించిన విషయాలను మీరు గమనించారా? వాటినిగురించి ఆలోచించినారా?" అని కామన్సులో సోరెన్‌సన్ అమెరీగారిని ప్రశ్నించాడు. ప్రకటించిన ప్రభుత్వకార్యక్రమములను తిరగవేసుకొనమని చెప్పడంకంటే వారేమీ ఎక్కువ చెప్పలేనిదిలే దన్నట్టుగా తప్పించుకున్నారు.

అస్సాం సరిహద్దులోని సైనికులు

ఎంతమంది వంగరాష్ట్రీయులు, మరెందరు పంజాబ్ రాష్ట్రీయులు, అస్సాం సరిహద్దుల్లోని సేనలో నున్నారని సర్ ఆల్‌ఫ్రెడ్ నాక్స్‌గారు కోరగా ఆ విషయములను ప్రజాక్షేమము ననుసరించి తెలుప వీలులేదని అమెరీగారు జవాబుచెప్పారు.

చతుస్స్వాతంత్ర్యముల గతి ఏమిటి?

యుద్ధ ఆదర్శముల గురించి అమెరికన్ ప్రజల అపోహలు

(ఒక ప్రత్యేక విలేఖరి)

లండన్, మార్చి 16:

"చతుః స్వాతంత్ర్యాలూ, మిత్రరాజ్యాల ఉదాత్త ప్రకటనలు...వీటిగతి ఏమైంది? అని అమెరికన్ ప్రజలు విస్మయాత్ములై ప్రశ్నించడం ప్రారంభించారు" అని డెయిలీ పత్రిక డెయిస్టు వ్రాస్తున్నాడు.

"అమెరికా, యూరపియన్ రాజ్యాలు ఇదివరలో ప్రకటించిన ఉద్దేశ్యాలగురించి, ఇప్పుడు ఒకవిధమైన విరక్తిభావం నిస్పృహ ప్రబలుతూవుంది. మిత్రరాజ్యాలయుద్ధ ఆదర్శములలో కీలక కన్పించుతూవుందనీ, పూర్వకాలపు రాజ్యాధికార సంపాదనకై జరిగేసంఘర్షణలే తిరిగి తలెత్తుతున్నవనీ ప్రతివారూ నమ్ముతున్నారు.

"ఎందుకీయుద్ధం? ఆదర్శాలేమిటి? చిన్న రాజ్యాలహక్కులేమ లేమిటి? వీటన్నింటిని మరల స్పష్టీకరించి, యుద్ధాశయాలను పునరుద్ఘాటించి అపోహల పారద్రోలవలసిన సమయం వచ్చింది. అసలు ఇప్పటికే ఈ స్పష్టీకరణ, పునరుద్ఘాటన జరిగియుండవలసింది. ఇప్పటికైనా జరక్కపోతే యుద్ధం ముగియగానే, తిరిగి అమెరికా తన నిర్లిప్తవాదమునుఅనుసరించవచ్చును. లేదా అంతర్జాతీయ సమావేశంలో సామ్రాజ్యవాదమును ప్రదర్శింపవచ్చును. సామ్రాజ్యవాదుల ఆటలను అమెరికా కూడా ఆడవచ్చును." అని కూడా ఈ రచయిత వివరించుచున్నాడు.

ఈ యుద్ధం కూడా తిరిగి సామ్రాజ్యపోరాటములకు దారి తీయునను భయమును తొలగించుటకు అగ్రతనులు రూజ్‌వెల్టు వెంటనే ఒక ప్రకటన చేయవలయునని, అమెరికన్ పత్రికలు అన్నీ కూడా హెచ్చరించుతూ వున్నాయి.

రాజకీయ రంగంలో మనం దారుణంగా దెబ్బ తిన్నాం అన్న వాస్తవాన్ని గుర్తించవలసిన సమయం ఆసన్నమైంది అని న్యూ రిపబ్లిక్ పత్రిక హెచ్చరిక చేస్తోంది.

కమ్యూనిస్టులకు కిసాన్‌సభ అధ్యక్షులు స్వామిజీ సలహా

రైతు సంఘోద్ధరణకు అనుగుణమైన మార్గాన్నే సర్వదా అనుసరించాలి

అష్టమ అఖిలభారత మహాసభ వివరాలు



బెజవాడ, మార్చి 16:—

నిన్న మహాసభ అంత్యోపన్యాసంలో అధ్యక్షులు స్వామిసహజానందసరస్వతిగారు కిసాన్ సభ వైఖరిని ఇట్లు వివరించెను: "నేను సభా వ్యవహారాలను వేయికండ్లతో కనిపెట్టి చూస్తూవుంటాను. రైతు క్షేమాభిలాషులై కృషిజేసే వారందరికీ కిసాన్ వేదికపై స్థానంవున్నది. కమ్యూనిస్టుసోదరులు దీనిని గమనించి రైతు సంఘోద్ధరణకు అనుగుణమైన మార్గాన్నే సర్వదా అనుసరిస్తూవుంటారనీ, ఇతరత్ర ప్రవర్తించరనీ సంపూర్ణంగా విశ్వసిస్తున్నాను. నాకు, కమ్యూనిస్టు సోదరులకు ఇటీవల నైమనస్యం కలిగినట్లు ఎందుచేతనో ఒక పొరబాటు అభిప్రాయం ప్రబలింది. అభిప్రాయభేదము లుండవచ్చు, చర్చించి నిర్ణయాలకు వస్తాము. అందుమూలాన నైమనస్యం కలుగరాదు. ఇకమీద అందరం కలసి చిత్తశుద్ధిగల్గి, రైతుసంఘ అభ్యున్నతికి కృషిసేదాము. 'కమ్యూనిస్టుల ప్రాబల్యం' అని సభపై నిందమోపేవారు, కమ్యూనిస్టులకంటె ఘనతరమగు కృషిసల్పి కర్షకులోకానికి సేవాపరతంత్రులై నుండుటకు రావలెనని నా అభిప్రాయం.

వైజ్ఞానిక ప్రదర్శన విశేషాలు

నెల్లూరు జిల్లా రైతుసంఘం పక్షాన 4 రజత పాత్రములు శ్రీ గ్రీడువ్వూరి బలరామరెడ్డిగారిచే ఉత్తేజితులకు బహుకరణ నిమిత్తం సభవారికి సమర్పింపబడినవి. బహుకరణ వివరములను ఇదివరకే "ఆంధ్రపత్రిక" ప్రకటించింది.

నిర్బంధంలో గాంధిసతి మరణం

బ్రిటిషువారు ఆజన్మాంతం విచారింపవలసిన అంశం

లండను సంతాపసభలో ప్రసంగాలు

లండను, మార్చి 17:

శ్రీమతి కస్తూరిబా గాంధి మరణమునకై సంతాపం ప్రకటించుటకై నిన్నటిదినం రాత్రి లండనులో బహిరంగసభ జరిగెను. పెక్కుమంది బ్రిటిషువారు, భారతీయులు సభకు హాజరైరి. విమానదాడుల భయంవల్ల సభకువచ్చినవారిసంఖ్య తక్కువగనుండెను. సభప్రారంభంకాగానే విమానదాడి హెచ్చరిక గావింపబడెను గాని ఎవరు సభనువదలి పోలేదు.

సభలో డాక్టరు మాడ్‌రాయిడనుగారు మాట్లాడుచు నిర్బంధమునందున్నపుడు గాంధిసతి మరణించెననియు, ఇది ఆజన్మాంతము బ్రిటిషువారు విచారింపవలసిన అంశమనియు చెప్పారు. భూగోళమంతటి బ్రిటిషులోని భారతవిద్యార్థుల పక్షమున మాట్లాడుచు యవనులవిషయమున గాంధిసతి ప్రకటించుచుండిన ప్రేమ వాత్సల్యములుగూర్చి ప్రస్తావించిరి. సభవారు అందరులేచి సంతాపతీర్మానమును ఆమోదించిరి. గాంధిమహాత్మునకు వారి కుమారు లిరువురకు తీర్మానపు ప్రతులు కేబిలుద్వారా పంపబడెను. సభకు రాజాలనందుకు విచారము లేఖలు చుహాంకేప్రభువు సర్ స్టాఫర్డ్ క్రిప్సుగార్లు సందేశములు పంపిరి. లేడీ క్రిప్సుగారు సభకు హాజరైరి.

బెస్సరేబియా వైపు రష్యన్ పురోగమనం

బుగ్‌నదీతీర నాజీ రక్షణశ్రేణి విధ్వంసం

మాస్కో, మార్చి 16: శాంతి సంభాషణలు జరుగుతున్నాయనే ఆశ రుమేనియా ప్రజలలో హెచ్చుచున్న కొద్దీ రష్యనుసేనలు మాన్‌స్టైన్ రక్షణశ్రేణిని 60 మైళ్ల పొడుగున ఛేదించి బుగ్‌నదిని దాటి లొందరగా నీస్టరునదిని సమీపిస్తున్నవి.

ఈ నీస్టరునది బెస్సరేబియా సరిహద్దులో రుమేనియా వెలుపలి రక్షణశ్రేణిగానున్నది. జనరలు కోనిఫుగారు సాయుధదళాలు నేడు నీస్టరుకు దాదాపు 30 మైళ్ల దూరమున ఉన్నవి. వారు ఒడెస్సా రైల్వేమార్గమునకు అక్కడక్కడ 10 నుండి 20 మైళ్ల దూరములో సోవియటు సేనలు కలవు.

వకమియా ర్కా ఆక్రమణ

వకమియా ర్కా అను రైల్వేజంక్షనున రష్యనులు ఆక్రమించినట్లు యీరాత్రి ఎలవడిన స్టాలిన్ ప్రకటన తెలుపుచున్నది. దీనివల్ల జెర్కింకా, ఒడెస్సా రైల్వేలైను భేదించబడెను. ఒడెస్సా, జెర్కింకా రైల్వే

4-వ పేజీ చూడుడు

దక్షిణాఫ్రికా పార్లమెంటులో ఐర్లండుపై చర్చ : స్మట్సు ప్రధాని విసుర్లు

కేప్‌టౌన్, మార్చి 16:

"ఒక డొమీనియన్ స్వేచ్ఛా, స్వాతంత్ర్యములపై దాడిజరిగినపుడు, ఇతర డొమీనియన్లన్నింటి వ్యవహారమూ అవుతుంది" అని దక్షిణాఫ్రికా పార్లమెంటులో ఐర్లండుమీద మాట్లాడుచూ ప్రతికూలపక్షనాయకుడు డాక్టర్ మలాన్‌గారు ప్రకటించారు. అందుకే తాను, ఐర్లండువిషయమై డివెలరాకు కేబిల్ ఇచ్చినా ననికూడా వల్లడించారు. "తటస్థంగా ఉంటానికి ఐర్లండుకు హక్కువున్నది. ఆ హక్కునే, ఐర్లండ్ చలాయించింది." అని మిలాన్ గారు వక్కాణించారు.

ప్రధాని స్మట్సు మిలాన్‌గారికి జవాబిస్తూ "హాలెండు, తదితర చిన్న రాజ్యాలు జర్మన్‌లదాడికి గురి అయినప్పుడు, అంతర్జాతీయ న్యాయసూత్రములు బహిరంగంగా, స్పష్టంగా భంగపరుపబడినప్పుడు మీ రెందుకు ఆ దేశాలకు ఇదేమాదిరి తంతీలను ఇవ్వలేదు?" అని ప్రశ్నించారు.

"డివెలరాగారి విజ్ఞప్తికి, ఆస్ట్రేలియా, కెనడాల సమాధానములను తేలిగ్గానే అర్థం చేసుకోవచ్చును" అని కూడా స్మట్సుగారు అన్నారు. రాయిటర్.

S. S. S.
ఇపుడు మీరు
నిలవ చేసుకుంటే
మీ చిన్న కుమార్తె పెండ్లికి
డబ్బు కిక్కట్టిచదనక్కరలేదు
నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొనండి.
AAS S. S. S. 13

వేలము నోటీసులు

తూర్పు గోదావరి జిల్లాబోర్డు

మేనేజిమెంటులోవున్న సత్రముల తాలూకు భూములు సన్న 1354 ఫసలీ లగాయతు 1358 ఫసలీ ఆఖరుకు సాగుబడినిమిత్తం వేలం వేయబడును. భూములవివరములు, వేలంపాటమర్యాదలు, వేలములు యేయే తేదీలలో యెచ్చట జరుగునదిన్ని జిల్లాబోర్డు ఆఫీసులోగాని, లోకలుఫండు అసిస్టాంటు యింజనీయరు ఆఫీసులలో గాని ఆఫీసు వున్నరోజులలో అడిగి తెలుసుకొనవచ్చును

(సం.) బి. వి. సర్వారాయుడు,
ప్రెసిడెంటు, తూర్పు గోదావరి
డిస్ట్రిక్టుబోర్డు, కాకినాడ.

విశాఖపట్టణం జిల్లా బోర్డు హీ

మండలము శెష్నలలో యున్న తా॥ పల్లీకు శ్రీలులో (నావసుర్తలు) రుసుముల వసూలుచేయు హక్కు, 26-3-44 నున్నూ, మరియు రాజాము శెష్నలోయున్న, సంక్రాంతి నావసుర్త 28-3-44 ది నున్నూ, బహిరంగముగా యిచివరకు వేలము వేయబడిన స్థలములనే వేలము వేయబడును.

(సం) వై. జి. రావు,
విశాఖపట్నం జిల్లాబోర్డు అధ్యక్షునకుగాను.

టెండరులు

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

తిరుమలైలో దిగువపనికి డూప్లి

కేటుగా టెండర్లు కోరడమైనది.

"ఘాట్‌రోడు టర్నింగ్స్ మొదలు ట్రాలర్స్ బంగళావరకు రోడ్డు నిర్మించుట" అంచనా వేయబడిన ఖర్చు కు 10,100/- . టెండర్లు కమీషనరుగారికి 27-3-44 సా॥ 5 గం॥లలోపు చేరవలెను. అమ్మి 28-3-44 సా॥ 4 గం॥లకు తెరవబడును. మిగత టెండరు వివరములు తిరుపతి, దేవస్థానం యింజనీరుగారికి వ్రాసి తెలిసికొనవచ్చును

తిరుపతి | బి. వి. శ్రీహరి రావు నాయుడు,
11-3-44 | కమీషనరు, టి. టి. దేవస్థానములు.

నోటీసులు

మద్రాసు కార్పొరేషన్ హెల్తు డిపార్టుమెంటు.

బ్రింతువధ శాలనుండి 1-4-1944

మొదలు ఒక సంవత్సరంవరకు, అద్దెలు ఫీజులు వసూలుచేసుకొనే హక్కు రిపన్ బిల్డింగ్సులో హెల్తు ఆఫీసరుగారి ఆఫీసు నందు 23-3-1944 తేదీ మ॥ 3 గంటలకు బహిరంగ వేలమున అమ్మబడును.

అమ్మకపు ఆఫీసరువద్ద షాటుపెట్టదలచు వారు అమ్మకానికిముందు రు 500/-లు డిపాటు కాట్టింపవలెను. అమ్మకపు మరతులు, వగైరా మద్రాసు కార్పొరేషన్, హెల్తు ఆఫీసరుగారినుండి తెలిసికోవచ్చును.

రిప్పన్ బిల్డింగ్సు 15-3-1944 } ఓ. పుల్లారెడ్డి, కమీషనరు.

పెనుగొండ డి॥ ము॥ కోర్టులో

O P. 9/44

అర్జీదారు:—పెనుగొండ తా॥ ఓబళదేవరపల్లి నారాయణరెడ్డిభార్య అశ్వపమ్మ

అర్జీదారురాలి భర్తపేరట పెదవన్న

పెద్దరంగారెడ్డి వస్తుసమారుడు చిన్నతిమ్మారెడ్డి 11-12-1940 తేది వ్రాసిచ్చిన రు 100 లు ప్రామిసరీనోటుమీద బాకీ అర్జీదారురాలికి చెందవలసినదని వారు సర్టిఫికెట్టు కోరబడినది. 27-3-1944 తేదినాడు ఆక్షేప చేయువారు హాజరై ఆక్షేపణ చేయవచ్చును. చేసియెడల అర్జీదారురాలికి సర్టిఫికెట్టు యివ్వబడును.

పెనుగొండ 2-3-44 } రొద్దం వెంకోబరావు, అర్జీదారురాలి వకీలు

రేపూడి ఒప్పేటుయిలాకా రేపూడి

కుచ్చినపల్లి, గొల్లపుండలగ్రామములలో వుండి గడ్డిగీళ్లు, గడ్డిగీళ్లు వగైరాలు యావత్తు కొండూరుగ్రామంలో రసూలారి బంగళాపద్ద మాదివాడ్ గారున్ను జనవల్ బాల్ ఆఫ్ అట్టా హార్లీడున్ను అయిన శ్రీ రాజనాల గోపాలరావునాయుడుగారి సమక్షమున 20-3-44 తేదీన బహిరంగముగా వేలం వేయబడును. గనుక కొనదలచినవారు వచ్చి పాడుకొనవలెను. పాటుపరతులు వేలం పాటలకాలమందు తెలియపర్చబడును

(సం.) శ్రీరాజారావు రాజలక్ష్మి
పాటయజ్ఞా రావుబహద్దరు
జమీందారుచేగారు

(సం.) శ్రీరాజా లింగేశ్వరుడుగారు
ఆయా రమ్మ బహద్దరు
జమీందారుచేగారు

రేపూడి
కొండూరు
15-3-44

పండిత నోరిరామశాస్త్రులవారి
ఆయుర్వేద నిలయములో
అన్నిఆయుర్వేద ఔషధములుదొరుకును
అన్నివ్యాధులకు చికిత్సలుచేయబడును

గంటల పంచాంగం

స్వభాను సం॥ ఫాల్గున బ॥ అష్టమి **1944 సం॥ మార్చి 18 శనివారం**

శ॥ అష్ట ఉ 9-30 మూల మ 2-34 వర్జ్యం మ 1-0 ల 2-34 కు.

బ॥ నవమి మార్చి 19 ఆదివారం

ఆ॥ న తె 6-6 పూర్వా మ 1-36 వర్జ్యం రా 9-14 ల 10-45 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ ఫాల్గున బ॥ అష్టమి శనివారము

ఎవరు బాధ్యులు?

కేంద్ర శాసనసభలో ముచ్చటగా మూడురోజులు పరాజయం పొందటంచేత భారత ప్రభుత్వం రాటుదేలిపోయింది. డిఫెన్సు చట్టం యొక్క దుర్వినియోగాన్ని గురించి మొన్న జరిగిన చర్చకు హోం మెంబరుగారు రిచ్చిన సమాధానంలో ఈ 'ఎవరేమనుకుంటే-నాకేమిలే-' చిత్తవృత్తి బహుచక్కగా ప్రతిబింబిస్తున్నది. సిగ్గువిడి యాలకు స్వస్తిజెప్పి, బహిరంగంగా తమ ప్రజాశయ ప్రాతికూల్యతను ప్రకటించుకోడం ఒక్క భారత ప్రభుత్వానికి మాత్రమే చెల్లిపోయింది. ఏపాటి ప్రజాప్రభుత్వంలోనైనా కట్టివైపరీత్యం సహించబడేదికాదు.

డిఫెన్సుచట్టంకింద వివిధరాష్ట్రాల్లో ప్రభుత్వోద్యోగులు తమ అధికారాల నేవిధంగా దుర్వినియోగపరుస్తున్నారో కేంద్ర సభలో ఒక్కొక్క సభ్యుడే లేచి సప్రమాణంగా రుజువు చేశారు. 'లాహోరు హైకోర్టులో న్యాయవాదిగా వాదించటానికి వెళ్లిన పద్దివాలాగారిని నిర్బంధించారు. వారు న్యాయమూర్తులకు వ్రాసుకున్న విజ్ఞప్తులను చేరకుండా చేశారు. 'యుద్ధరుణపత్రాలను తాను కొనందుకూ, కొనవలదని ఇతరులకు సలహాయిచ్చినందుకూ, స్టేటుకౌన్సిలు సభ్యులైన హుసేన్ ఇమాం గారిని 'మిమ్ముల నెందుకు చెలరేగుంచరాదం'టూ బెదిరించారు.' 'డిఫెన్సుచట్టంకింద నిర్బంధంగా భూమిశిస్తును వసూలు చేయించారు.' 'విడుదల చేయబడిన పంజాబు శాసనసభ్యుని కలెక్టరు ఉత్తరువుపై శాసనసభకు హాజరుకాకుండా ఆటంక పరిచారు.' 'యుద్ధపు బాండులకు అడిగినంతడబ్బు చెల్లించనందుకు అలీఘడ్ జిల్లాలో కొందరు గ్రామస్థులను వంగబెట్టి, వీపుపై బరువులెత్తించారు.' 'కృష్ణా జిల్లాలో నొక వుద్యోగస్థుడు పుట్టినింత అని యుద్ధరుణం చెల్లించవలెనని రైతులకు నోటీసులు జారీచేయించారు.' డిఫెన్సు చట్టంయొక్క దుర్వినియోగాన్ని గురించి భారత శాసనసభ ముఖంగా ప్రజాప్రతినిధిసభ్యులు ప్రకటించిన ఆరోపణలను మచ్చుకొన్నిటిని పైన ఉదహరించాము. శాసన సభ్యులింకటి తీవ్రమైన ఆరోపణలను చేసినప్పుడు బాధ్యతగల ప్రభుత్వ మేదైనప్పటికీ ఈ యారోపణలలో యథార్థ మెంతవరకో విచారించి, నిజమైనచో, ఇట్టి నికృష్టమైన పద్ధతులు జరగకుండా తగిన కట్టుదిట్టములు చేసెదనని అభయమిచ్చివుండేది. కాని, భారత ప్రభుత్వం తరఫున హోంమెంబరు సర్ రేజినాల్డ్ మాక్సువెల్ గారు రుసుము చెప్పిన సమాధానమేమనగా 'దేశరక్షణ నిబంధనలవల్లనే భారత దేశానికి విశేషమైన ప్రమాదం తప్పిపోయింది. ఈ నిబంధనలు అమలులో వుండటం మూలాన్నే శాసన సభ్యులు రెండు రెట్లు ఫస్టుక్లాసు బత్తాలు పుచ్చుకొని, మూడవ తరగతి బండ్లలో ప్రయాణంచేసి, ప్రభుత్వాన్ని విమర్శించటానికి ఇక్కడికి రాగలిగారు. ఈ ఆరోపణలు చేసినంత మాత్రాన డిఫెన్సు నిబంధనలు చెడ్డవని నిరూపణకాలేదు.' పై మాటల్లో మేక్సువెల్ గారు ప్రజాప్రతినిధి సభ్యులందరినీ చేర్చి అనుదాత్తంగా అవమానించడం అలావుంచి, డిఫెన్సు నిబంధనల దుర్వినియోగం విషయమై అధికారులు చర్యలను ఏ విధంగానూ సమర్థించలేక, బాధ్యత తమదికాదని శప్పించుకొనజూచారు. నిబంధనలు తయారుజేయటానికి మాత్రం కేంద్రప్రభుత్వం వారు బాధ్యులనీ, వాటిని అమలుజరిపేవి రాష్ట్రప్రభుత్వాలనీ, ఈ నిబంధనలను అమలుజరపటంలో లోపాలుండకతప్పవనీ, అందుచేత రాష్ట్రప్రభుత్వాల పరిపాలనలో కేంద్రం జోక్యంకలగజేసుకోరాదనీ హోంమెంబరుగారు చేసిన వాదంయొక్క నిగ్గు. బెంగాలు హామనివారణ విషయంలో భారత కార్యదర్శి ఎమెరీ కూడా ఇదే విధంగా వాదించాడు.

బ్రిటిషు పరిపాలనా విధానం అత్యద్భుతం. భారత రాజ్యాంగ చక్రం యావత్తూ బ్రిటిషువారి చేతుల్లోనే వుండాలి. తమకు సంకటంగాతోచే సమస్యలన్నిటికి బాధ్యతను మాత్రం ఇతరుల తలలపైతోసెయ్యాలి. అనుమానించని వ్యవహారాల్లో రాజప్రతినిధి మీద బాధ్యతవేసి ఎమెరీ తప్పుకుంటాడు. రాష్ట్రప్రభుత్వాలకు బాధ్యతను చుట్టి భారత ప్రభుత్వం వైదొలుగుతుంది. తాబేదార్లకు బాధ్యత నంటగట్టి రాష్ట్రప్రభుత్వం తన నిర్దోషిత్వాన్ని ప్రకటించుకుంటుంది. ఎవ్వరికెవ్వరూ బాధ్యులు కాని ఈ రాజ్యతంత్ర నిర్మాణ చాతుర్యాన్ని మెచ్చుకొనవలసిందే గాని హోంమెంబరుగారిని గానీ, తదితరులనుగానీ అనవలసిన పనిలేదు. 'డిఫెన్సు నిబంధనలు సూకాలుచేతులను కట్టివేసినవనీ, ప్రభుత్వంవారు శాసనసభలనే కక్ష్యాస్థానాలనుకూడా వుపేక్షించి, తిరస్కారంతో చూస్తున్నారనీ దేశంలో ఉన్నత న్యాయాధికారులైన అలహాబాదు, లాహోరు ప్రధాన న్యాయమూర్తులే ప్రభుత్వ విధానాన్ని బహిరంగంగా ఖండించారు. దానికే చలించనిప్రభుత్వం శాసనసభలందలి ప్రజాప్రతినిధుల విమర్శలకు జడుస్తుందా?

—

ఇటలీ జర్మనీలపై దాడి

2,46,425 టన్నుల బాంబులు

లండను, మార్చి 16:

1940 మేనుండి 1943 డిశంబరు 31 వరకు జర్మనీ ఇటలీలపై బ్రిటిషు విమానాలు మొత్తం 2,46,425 టన్నుల బాంబులు వేసినట్లు గురువారం ప్రకటించబడెను.

లండనులో హెచ్చరిక

నిన్నరాత్రి లండనుప్రాంతాలందు ఇంగ్లాండు అన్నియభాగమునందు శత్రువులు కొంచెం ఉండెను. పలుతావులందు బాంబులు పడెను. కొంచెం ఆస్తి, జనసష్టం కలిగెను.

గురువారం సాయంకాలం పగలు లండనులో విమానదాడి హెచ్చరిక జరిగెను. శ్రీబ్రదరి 24 తరువాత తిరిగి పగలు హెచ్చరిక యిచ్చే.

—

అమెరికాకు భారతీయుల వలస

వాషింగ్టన్, మార్చి 15:

అమెరికాలో వుండిపోవటానికి సాలుకు 100 మందికి మించి భారతీయులను అమెరికాకు రానివ్వరాదని హౌసుమాజిటీ కమిటీ ఇమిగ్రేషన్ సబ్‌కమిటీ ఇమిగ్రేషన్ సబ్‌కమిటీ అమెరికన్ ప్రజా ప్రతినిధి సభలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

భారత దేశములో ఆహారపరిస్థితులు

స్టేటుకవున్సిల్‌లో డైరెక్టరు జనరలు సింహావలోకనము

న్యూఢిల్లీ, మార్చి 16:

దేశమునందలి ఆహారపరిస్థితులను విచారింపవలెనని నేటి ఉదయము స్టేటు కౌన్సిలు సభలో ఆహారశాఖ డైరెక్టరు జనరలగు బి. ఆర్. సేనుగారు ప్రతిపాదించుచు యిట్లు చెప్పిరి:—

స్వేచ్ఛావాణిజ్యమునకు మరలుటవల్లగాని, ఆహారధాన్యములపై ప్రభుత్వమువారు గుత్తపుచ్చుకొనుటవల్లగాని సేకరణ సమస్య పరిష్కారము కాదని ప్రభుత్వము వారి నిశ్చితాభిప్రాయ మైయున్నది. ఈ కారణముచేత, తమ పక్షమునను, కేంద్రప్రభుత్వావధరములకుగాను కేంద్రప్రభుత్వి పక్షమునను ధాన్యసేకరణ విషయమై రాష్ట్రములు యిచివరకువలె ముందుగూడ బాధ్యత వహించుట కంగీకరించిరి. ఐనను, ఈపని చక్కగా జరుగవలసినయెడల అజమాయిషీ, కంట్రోలుచేయు అధికారము కొంతవరకు ఇండియాప్రభుత్వమున కుండవలెను. కనుక తమ ప్రాంతములలో మార్కెటులోనికి రావగిన అదనపు ఆహారధాన్యములను క్రమేపి యెక్కువ సమర్థముగా కంట్రోలు చేయవలసునట్లు రాష్ట్రీయ ప్రభుత్వములు తమ సేకరణ యేర్పాట్లను అభివృద్ధి చేసికొనుటకు మార్గము చూపుచున్నారు. ఈ పద్ధతి ద్వారా మొదట రాష్ట్రములకు, తరువాత ప్రాంతములకు, ఉత్తరోత్తర కేంద్రప్రభుత్వమునకు గుత్త యేర్పడునట్లు చూచుట ప్రభుత్వమువారి ఆశయము. రాష్ట్రీయప్రభుత్వాధికారులతో నాలోచించి ధాన్యమును నిలువచేయుటకు సర్వత్రైకొనుచున్నాము రవాణా యిబ్బందులవల్ల ధాన్య సేకరణకు కలుగుచున్న ప్రతిబంధకములను, సేకరింపబడిన ధాన్యమును రైల్వేలవారు రవాణా చేయజాలకపోవుటవల్ల కలుగుచున్న ఇబ్బందులను తొలగింపచర్య కైకొనుచున్నాము ఒక్క నిలువచేయు సమస్యనుమాత్రము విచారించుటకు ప్రత్యేకముగా ఒక అధికారిని నియమింపబోవుచున్నాము.

ధరల కంట్రోలు

ముఖ్య ఆహారధాన్యముల ధరలను, ముఖ్యముగా రయితుకు అవసరమగు అనేక వస్తువుల ధరలను కంట్రోలు చేయుపద్ధతిని ఇండియాప్రభుత్వమువారు రంగీకరించిరి. తదనుసారముగా రాష్ట్రములయందలి ధరలపను, ప్రాంతములయందలి ధరలపను సమత్వ మేర్పరుచుటకై ప్రభుత్వమువారు గట్టి ప్రయత్నములు చేయుచున్నారు. స్థానికముగా ధరలలోగల తారతమ్యములను తొలగించి దేశమంతటికిని ఒక్క కంట్రోలు విధాన మేర్పరుచుట ప్రభుత్వమువారి ఉద్దేశ్యము.

బెంగాలులో స్థితిగతులు

బెంగాలులో దుర్భరపరిస్థితి, ఆహారకొరత యేర్పడుటవల్ల గత సంవత్సరపు పిలువపంట యంతయు భస్మయిపోయినను ఈ సంవత్సరము భగవంతుని దయవల్ల వరిపంట అత్యంత సమృద్ధిగా పండినది. ఆహారధాన్యములకు పుష్కలముగా మేము దిగుమతి చేసితిమి. దిగుమతుల విషయమై మరి దవలంబింపవలసిన కార్యక్రమమును గూర్చి ప్రతిరోజు మేము బ్రిటిషు ప్రభుత్వమువారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుచున్నాము. ఈ సమస్యాపరిష్కారము నాయకులమీదను, పత్రికలపైనను పొక్కువగా ఆధారపడి యుండును. ఈ కష్టసమయమున తమవారికి సహాయము చేయుట పరమధర్మ మైయున్నది.

బెంగాలులో ఆహారధాన్యముల కొరత

మహాశయా గారు మాట్లాడుచు, బెంగాలులో ఆహారధాన్యముల కొరత లేదని సేన్ గారు బుజువుచేయ ప్రయత్నించినను, స్థితి గతులు తద్వ్యతిరేకముగా నున్నవనియు మొదటినుండియు ఇండియా ప్రభుత్వమువారు బెంగాలువిషయమై శ్రద్ధ వహింపకపోయిరనియు చెప్పిరి. నమ్మకమైనలెక్కలు లేకపోవుటవల్ల ఉత్పత్తి, సేకరణ, పంపకము విషయమై వివరంగా ప్రసంగించుట కష్టమగుచున్నదని వారు చెప్పిరి.

అబ్దుల్ రజాయికరీముగారు ప్రసంగించుచు బెంగాలుప్రజలకునకు కేంద్రప్రభుత్వమువారే బాధ్యులని చెప్పిరి. బెంగాలుకు ఆహారధాన్యములను నిరాకరించుటచేత ధరలు విపరీతముగా పెరిగెను. దక్షిణ ప్రాంతమునుండి బియ్యమును యితరప్రాంతములకు త్వరితగతిగా తీసికొనిపోయిరి. ఇండియా ప్రభుత్వవిధానమంతా లక్షముగానే ప్రజలు ధాన్యమును దాచుటకుగూడ పిలవ్యమను అని వారనిరి.

అన్ని పార్టీలతో కూడిన మంత్రివర్గము

ప్రధానికుల ఉపయోగమునకై ప్రభుత్వమువారు పైర్లను జప్తుచేయుదురని ప్రజలు భయపడుచున్నట్లు కనబడుచున్నది. ఈ భయమును తొలగించుటకు ప్రభుత్వమువారు బహిరంగముగా ప్రకటన చేయవలెను రాష్ట్రమునందలి ప్రస్తుత మంత్రివర్గము సమస్యపరిష్కరింపజాలక పోయెను. రాష్ట్రమునందలి ముఖ్య రాజకీయ పక్షములతోకూడిన మంత్రివర్గము నేర్పరిచి ప్రొత్తగవర్నరుకు బలము చేకూర్చవలెను అని నాసిపురు మహారాజకుమార్ గారు చెప్పిరి.

ఇంకా కొందరు సభ్యులు ప్రసంగించిన మీదట సభ సమాప్తమయ్యెను. ఆహారసమస్యయమై మరల రేపు చర్చజరుగును.

అ. ప్రె.

వాడేవస్తువుల దిగుమతి హెచ్చింపమని అసెంబ్లీకోర్కె

దేశంలోనే వుత్పత్తి అధికం చేయాలని

వాణిజ్య సభ్యుల ఆలోచన

యూరపియన్‌వర్గ కోత తీర్మానంపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 16:—

అలవెన్సులు హెచ్చించటానికి జమ్నాదాస్ మెహతాగారు తెచ్చినకోత తీర్మానంపై కేంద్రప్రభుత్వ వుద్యోగులకు హెచ్చు ధరల అలవెన్సు కొంత హెచ్చించబడిందని తంతి, విమానశాఖ కార్యదర్శి సర్ గురునాథ్ బెపూర్ గారు సమాధానంచెబుతూ వివరాల నీ క్రిందివిధంగా వివరించారు.

"ఎ" ప్రాంతంలో: రూ 40 లోపు జీతం వారికి 11 నుంచి 14 వరకు అలవెన్సు హెచ్చించబడింది. 40-150 వరకూ జీతగాండ్రకు రూ 14 నుంచి రూ 18/- వరకూ జీతంపరిమితి రూ 250.

బి. ప్రాంతంలో 8½ నుండి 11 వరకు, 11 నుంచి 14 వరకు జీతం పరిమితి రూ 200 దాకా. సి. ప్రాంతంలో 6½ నుంచి 9వరకూ, రూ 9నుంచి 12 దాకా. జీతం పరిమితి 150.

40 రూ॥లోపు జీతంవచ్చే తంతితపాలాశాఖోద్యోగులకు రూ 2/- నుంచి ప్రవర్తన జీతం.

ఇది మార్చి 1వ తేదీనుంచి అమలులోకి వస్తుంది. చెవుర్‌గారి ప్రకటన అనంతరం మెహతాగారు కోత తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

ప్రజోపయోగానికి వస్తువులు

ప్రజోపకరమైన వస్తుసరఫరాను హెచ్చించాలని బిరోపియుపక్షం తరఫున ఇన్సిక్ గారు ప్రతిపాదించిన కోత తీర్మానాన్ని ఎస్. ఎం. జోషీగారు బలపరచారు.

సామి వెంకటాచలం చెట్టిగారు బిరోపియ పక్షంవారి ఉద్దేశాన్ని శంకించటంతోనే వారు దూయబట్టుకున్నారు. చెట్టిగారు భారతీయపరిశ్రమలను ప్రోత్సహించాలంటూ సామాన్యజనానికి విశేషాలనుంచి రావలసిన పైనందినోపయోగమైన ప్రధాన వస్తువు లేమీ లేవని చెప్పారు.

సర్ విఠల్ చంద్రవర్కర్, టి. టి. కృష్ణమాచారి, జమ్నాదాస్ మెహతాగారలు ప్రజలకు అవసరమైన వస్తూత్పత్తిని పెంచాలన్నారు.

పరిశ్రమల, సివిల్ సప్లయి సభ్యుడు సర్ ఆజీజుల్ హక్ గారు చర్చకు సమాధానిస్తూ విద్యుద్దీపాలు భారతదేశంలో తయారైనవన్నీ హౌరావధరాలకే సరఫరాచేస్తామనీ, తక్కిన వస్తువుల ధరలు పునర్విచారణ చేస్తూవుంటామనీ, సమయంవచ్చినప్పుడు వస్తూత్పత్తిని పెంచుతామనీ చెప్పారు.

కోత తీర్మానం ఓట్లతో నిమిత్తం లేకుండానే నిరాకరించబడింది.

ప్రభుత్వ కార్మికవిధానవిమర్శ

ఎస్. ఎం. జోషీగారు కోత తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ యుద్ధకాలంలో కార్మికుల పరిస్థితులు మరింత అధ్వాన్నమయ్యాయనీ, కార్మికుల అభ్యుదయానికి తగిన ప్రణాళికలు ప్రభుత్వం తయారు చెయ్యాలనీ చెప్పారు.

శ్రీమతి రాధాబాయి (సుబ్బరాయన్ పతి) కార్మికులయెడ ప్రభుత్వపు అలసత్వాన్ని ఖండించింది.

డా॥ అంబేద్కర్ గారు సమాధానం చెబుతూ, జోషీగారు చెప్పింది తాము కాదనమనీ, కాని యిక్కడ పరిశ్రమలవ్యాప్తిపై వారి భవిష్యత్తు ఆధారపడి వున్నదనీ, ప్రభుత్వాలు కేవలమైన కంట్రోలు లేదనీ చెప్పారు. గవర్నరు తగినంతమంది కూలీలు వారికివెంటనే అందుబాటులో పనిచేయరాదనీ, నిషేధం తిరిగి అమలుపరుస్తామనీ అన్నారు. కార్మికనాయకులు కార్మికక్షేమానికి కృషిచేస్తే నిర్బంధాలుంటవు ప్రతిపాదకులు కోత తీర్మానాన్ని ఉపసంహరించుకోవటంతో దీని తేపటికి వాయిదా వేశారు.

—

"జర్మనీనే గెల్వనివ్వండి!"

కేంబ్రిడ్జ్, మార్చి 17:

నిన్నటి శాసనసభా సమావేశంలో జరిగిన సర్వా సందర్భంలో డాక్టర్ మలానగారిలా ప్రకటించారు. "మిత్రవిజయం అంటే రష్యాతో కలయిక, ప్రపంచ మంతటా దక్షిణాఫ్రికాతో సహా కమ్యూనిజం వ్యాపించడం, లేక జర్మనీ విజయం కమ్యూనిజం విధ్వంసనమూ అయితే పోనీ జర్మనీనే గెలవనివ్వండి అని అంటాను."

కాసినో ముప్పాతిక భాగం మిత్రపక్షం

విమానదాడివల్ల ఆపట్టణం ధ్వంసమైనది

లండను, మార్చి 16:

నిన్నటి మిత్రవిమానదాడులవల్ల కాసినో పట్టణం చాలా ధ్వంసమైనది. ఒక భవనం కూడా బాంబుదెబ్బనుతప్పించుకోలేదు. పట్టణంలో యిపుడు మొండిగోడలు మాత్రం నిలిచియున్నవి. అని అధికార ప్రకటన తెలిపెను.

మిత్రసేన లిపుడు కాసినోలోనే ముప్పాతిక భాగమును వశపరుచుకొని పోరాడుకున్నవి. ఆపట్టణం వాయవ్యమున గల కొండ ప్రదేశములో కూడా ముందంకపోస్తున్నవి.

అమితమైన వర్షాలు మిరదనేల మీద పలు సయిబ్బందులను పంచమసేన లెక్కచేయక కాసినో ముప్పాతిక భాగమును వశపరుచుకోటానికి శత్రువుతో ఏకరముగా పోరాడి పురోగమించెను. శత్రుస్థావరములపై నిన్న ఉదయం దాడి సాగించిన మనసేనలు కాసినో పట్టణము ఉత్తర ముఖద్వారములో గల కాజిల్ హిల్‌ను రాత్రిమునుపటికి స్వాధీనపరుచుకొనెను. ఆ పట్టణంయొక్క దక్షిణ ముఖమున ఒక త్రికోణాకారంగల స్థలమందు తీవ్రపోరాటం జరుగుచున్నది. పట్టణవీధులలోని యిండ్లు చాలావరకు ధ్వంసమైపోయి యున్నందున టాంకులుకూడా నడువ వీలులేకున్నది. జర్మనులు యింకా విశేషముగా నురళిరంగులు పెద్దఫిరంగులు కాలుస్తూ ప్రతిఘటించుచున్నారు. దొంగ చాటుగానుండే శత్రువైనికుల ఉపద్రవకరమైన కాల్పులు తగ్గలేదు. జర్మను పెద్ద ఫిరంగులుకూడా దూర ప్రదేశంనుండి అంతగా గాటిగా కాకపోయినప్పటికి మిత్రసేనలపై గుండ్లను ప్రేల్చుచున్నవి.

జర్మనులు పట్టణము వదిలే సూచనలేం

కాసినో పట్టణమునూ పరిసరకొండలనూ మిత్రసేనలెంతవరకు పురోగమించినదున్న సంగతి నిశ్చారణగా తెలియకున్నది. నిన్నటిరోజున ఆపట్టణం అంతా ఉగ్రమైన విమానదాడికి గురియైనప్పటికీ జర్మనులు యింకనూ అక్కడనుండి ఉపసంహరించలేదు. వారు లేలోయకుపోయే మార్గమును సంరక్షించుకోటానికి ఆ పట్టణమున ప్రతి అంగుళము పోరాడవలసినట్లు కోరుచున్నది.

ఆంజియో సముద్రాగ్రములో పోరాటం

ఆంజియో సముద్రాగ్రములో అమెరికను సేనలు విజృంభించి బలమైన జర్మను స్థావరములను కొండింటిని వశపరుచుకొన్నవి. నిన్నటిరోజున ఆపట్టణం అంతా ఉగ్రమైన విమానదాడికి గురియైనప్పటికీ జర్మనులు యింకనూ అక్కడనుండి ఉపసంహరించలేదు. వారు లేలోయకుపోయే మార్గమును సంరక్షించుకోటానికి ఆ పట్టణమున ప్రతి అంగుళము పోరాడవలసినట్లు కోరుచున్నది.

మంచుగనుల నాశకొరకు కొత్త జర్మను సాధనము

మిత్రసేనలు నాశ మంచుగనులకు ఒక ఖాళీ యంత్రప్రాణముతో లాగుకొని తీరువాటి వాటిని సుడుతో ప్రేల్చివేయు ఉపకరణమును జర్మనులు నూతనముగా వాడుచున్నారు. అట్టడుగున రంగంలో ఒడ్డోనా రోడు ప్రాంతమునకూ కోస్తాకు 7 మైళ్లలోను మంగళవారం రాత్రి శత్రు ఫిరంగి కాల్పుల తీవ్రత హెచ్చెను. రాయిటరు.

మదరాసు, మార్చి 17:—

ఇండియను బ్యాంకు జనరలు బాడీసభ మదరాసు హైకోర్టులో నార్తు బీచి కోర్టు నందు 18వ తేదీ సాయంకాలము 4-45 గంటలకు జరుగును.

సర్ విజయరామ కార్పొరేషను సన్మానము

ఆంధ్ర శాసనసభాధ్యక్షులను మహారాజ కుమారు సర్ విజయ గారికి మార్చి 24 వ మదరాసు కార్పొరేషనువారు సన్మానపత్రి సమర్పించెదరు.

హిందీప్రచార సభ

కస్తూరీబాయిగారి ప్రథమ మాసిక దినమున మార్చి 22 నాడు వ ఇండియాలోనున్న హిందీ ప్రచార మండలి సంస్థలన్నింటియందును ఆమె గౌరవార్థం సభలు చేయ నిశ్చయింపబడెను.

శ్రీ॥ శ్రీ॥ రామదాసు పంతులుగారు

హైకోర్టులో సానుభూతి

మద్రాసు, మార్చి 17:

